www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 25 సెప్టెంబర్ 2025
5
చిత్తూరు

ఆకాశంలో అద్భుతం

సూర్యుడు చుట్టూ వలయం
ఆసక్తిగా తిలకించిన జనం

ప్రజాశక్తి- సోమల: ఆకాశంలో అద్భుతం కనిపించడంతో జనం ఆసక్తిగా తిలకిస్తూ.. తమ సెల్ ఫోన్ కెమెరాలలో బంధించారు. బుధవారం ఉదయం 11 గంటల 44 నిమిషాల ప్రాంతంలో ఆకాశంలో సూర్యుడి చుట్టూ ఒక పెద్ద వలయం ఏర్పడి ఆశ్చర్యం కలిగించింది. గతంలో మూడు సంవత్సరాల క్రితం ఇదే విధంగా ఆకాశంలో సూర్యుడు చుట్టూ ఒకటి కాకుండా అనేక వలయాలు కనిపించాయి. కానీ బుధవారం కేవలం ఒక్క వలయం మాత్రమే కనిపించగా చూపరులను ఆకట్టుకుంది. పలువురు అద్భుతాన్ని తమ సెల్ ఫోన్ కెమెరాలలో బంధించారు.

శ్రీవారి బ్రహ్మోత్సవ శుభారంభం

- కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పణ
- పెద్దశేష వాహనంపై మలయప్ప స్వామి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు బుధవారం ధ్వజారోహణంతో వేడుకగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం 5.43 నుంచి 6.15 గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ ఘట్టం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, కంకణ బట్టర్ వేణుగోపాల దీక్షితులు, పాల్గొన్నారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని ప్రాశస్త్యం. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి వారిని, ధ్వజపటాన్ని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, కంకణ బట్టర్ వేణుగోపాల దీక్షితులు పాల్గొన్నారు. బుధవారం రాత్రి పెద్దశేషవాహనంపై మలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చారు.

శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభం

తిరుమల: తిరుమలలో కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫలపుష్ప ప్రదర్శనను, రాంబగీచా-2లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు బుధవారం ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యే వార్షిక బ్రహ్మోత్సవాల వైభవాన్ని ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శన ప్రతిబింబిస్తోందని తెలిపారు. తిరుమలలో రవాణా, క్యూ లైన్ విధానం, అన్నప్రసాదం, లడ్డు ప్రసాదం పంపిణీ తదితర విశేషాలను తెలియజేసే అరుదైన ఫోటోలు ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయుర్వేద, అటవీ శాఖ, శిల్పకళాశాల స్టాల్స్‌ను ఆయన అభినందించగా, టీటీడీ పబ్లికేషన్స్, అగరబత్తి స్టాల్‌ను సందర్శించారు.

గార్డెన్ విభాగం రూపొందించిన ఘటోత్కచ, బకాసుర, సురస, ద్రౌపది స్వయంవరం వంటి పురాణ నేపథ్య పుష్ప అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చైర్మన్ కొనియాడారు. అదేవిధంగా, బెంగళూరుకు చెందిన కళాకారిణి గౌరి రూపొందించిన సైకత శిల్పంలో ఆనందనిలయ విమాన వెంకటేశ్వరుని మోసుకెళ్తున్న మహాగరుడ రూపకల్పన విశేషంగా ఆకట్టుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జనకీదేవి, శాంతారామ్, నరేష్ కుమార్, జంగా కృష్ణమూర్తి, చీఫ్ పీఆర్వో డా.టి.రవి, గార్డెన్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఎస్వీ శిల్ప కళాశాలకు చెందిన వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారికి భారీ బంగారు కానుక

రూ.3.86 కోట్లు విలువైన స్వర్ణ యజ్ఞోపవీతంను శ్రీవారికి కానుకగా వైజాగ్ కు చెందిన హిందుస్థాన్ ఎంటర్ప్రైజ్ ఎండి పువ్వాడ మస్తాన్ రావు, కుంకుమ రేఖ దంపతులు బ్రహ్మోత్సవాల నేపథ్యంలో అందజేశారు. వీరిని టిటిడి చైర్మన్ అభినందించి, దర్శన ఏర్పాట్లు చేశారు.

మున్సిపల్ కార్పొరేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

తిరుపతి టౌన్: బుధవారం నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మౌర్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా యాత్రికులు తిరుపతి నగరంలో కావాల్సిన మౌలిక సదుపాయాలపై, ఇతర అంశాలపై కంట్రోల్ రూమ్ తెలియజేసేందుకు సిబ్బందిని నియమించారు.కంట్రోల్ రూమ్ నెంబర్ 0877బి2256 766 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని శ్రీవారి భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

బై పాస్ రోడ్డు పనులు వేగవంతం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు పట్టణ పరిధిలోని కట్టమంచి బైపాస్ రోడ్డు పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్‌ను ఆదేశించారు. బుధవారం చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ గాంధీ రోడ్డు, కట్టమంచి బైపాస్ రోడ్, దొడ్డిపల్లి ఎన్టిఆర్ హౌసింగ్ లే అవుట్‌లను పరిశీలించారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్, ఆర్డీవో శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సుబ్రమణ్యం, ఈఈ శంకరప్ప, డీఈ శ్రీధర్, చిత్తూరు అర్బన్ తహశీల్దార్ కులశేఖర్, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణకు సంబంధించి గాంధీ రోడ్డులో పనులు వేగవంతం చేయాలని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కట్టమంచి బైపాస్ రోడ్డు చేరుకున్న కలెక్టర్ కట్టమంచి వై జంక్షన్ నుండి మురగానపల్లి వరకు గల 2.25 కి.మీల రోడ్డు నిర్మాణంలో భాగంగా 1.1 కి.మీల నిడివి గల బైపాస్ రోడ్డులోని భాగానికి సంబంధించి బిటి రోడ్డు పనులు వేగవంతం కావాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంపి లాడ్స్ రూ.50 లక్షలు, కలెక్టర్, చుడా, కార్పొరేషన్ కింద రూ.47లక్షలు నిధులు ఉన్నాయని, ఈ నిధులను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి రూపాయలు అదనంగా రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే వారంలోపు జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలన్నారు. రోడ్డుపై నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలలో, మలుపులలో సిసి రోడ్డు నిర్మాణాలు, అవసరమైన రెండు ప్రదేశాలలో కల్వర్టులు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి సరిపడా నిధులు ఉన్నాయని, పనులలో జాప్యాన్ని అనుమతించనని, రోడ్డు పనుల నాణ్యతను పంచాయతీ రాజ్ ఎస్ఈ పర్యవేక్షించాలన్నారు. కోకావారిపల్లి రోడ్డు నిర్మాణానికి సంబంధించి నేషనల్ హైవే పీడీతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. హౌసింగ్ లే అవుట్‌లో వివిధ దశలల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరితగతిన స్టేజ్ కన్వర్షన్ జరగలన్నారు. పూర్తి అయిన గృహాలలో లబ్ధిదారులు ఆవాసం ఉండేలా చూడాలన్నారు. తాగునీటికి ఇబ్బందిగా ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని స్థానికులు కోరగా మరో రెండు వారాలలో అవసరమైతే కొత్త బోర్లు వేయడం లేదా ప్రస్తుతం ఉన్న బోరులో నీటి మట్టం తగ్గినట్లైతే భూగర్భ జల వనరులశాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న బోరు లోతును మరింత పెంచి నీటి వసతిని ఏర్పాటు చేస్తామని, మూడు నెలలలో నీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వర్షం వస్తే రోడ్డుపై వర్షపు నీరు రావడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్‌ను కోరగా హౌసింగ్‌లే అవుట్ పనులు పూర్తి అయిన తరువాత ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

సంఘమిత్రల సమస్యలు పరిష్కరించండి

1 నుంచి ఆన్లైన్ సేవలు బంద్

సంఘమిత్రల సమావేశంలో మాట్లాడుతున్న వాడ గంగారాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా సంఘమిత్రల సమస్యలపై ఆన్‌లైన్ భారాన్ని తగ్గించాలని, ఫైవ్ జి సిమ్ములు ఇవ్వాలని, అక్టోబర్ 1వ తేదీ నుండి ఆన్లైన్ సేవల నిలిపివేతను జిల్లాలో జయప్రదం చేయాలని బుధవారం చిత్తూరులో జరిగిన జిల్లా సమావేశంలో ఏపి వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈసమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంఘమిత్రలపై పని భారం పెంచుతూ రకరకాల యాపులు తీసుకువచ్చి ఇబ్బందులు గురిచేస్తున్నదని తెలిపారు. ఆన్‌లైన్ వర్క్ చేయడానికి 5జి సిమ్ములు ఇవ్వకుండా పని ఎలా చేయాలని ప్రశ్నించారు. సంఘమిత్రులకు బకాయి వేతనాలు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, జెండర్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న డిఆర్‌డిఎ పీడీ సంఘమిత్రల సమస్యలపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. సమస్యలు పరిష్కారానికి వీవోఏలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. సంఘమిత్రలు అవినీతికి పాల్పడుతున్నారని ప్రచారం చేస్తున్నారని, అయితే సీసీలు ఏపిఎంలు హస్తం లేకుండా సంఘమిత్రులు మాత్రమే అవినీతి పాల్పడం సాధ్యం కాదని, పర్యవేక్షణ చేస్తున్న సిసిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బాబు, జిల్లా నాయకులు మమత, అగస్తి, అంజప్ప పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన పీఈఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పీఈఎస్ పబ్లిక్ పాఠశాల 11వ తరగతి విద్యార్థులు 24వ తేదీ బుధవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్ తిరుపతి వారిచే ఏర్పాటు చేసిన క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో ఘనవిజయం సాధించారు. క్విజ్ కాంపిటీషన్లో జశ్వంత్, ధనుష్ మొదటి బహుమతి, లిఖిత్ సాయి, రోహిత్ రెండవ బహుమతి, పృథ్వీ చరణ్, మోహిత్ కుమార్ మూడో బహుమతిని సొంతం చేసుకున్నారు. వ్యాసరచన పోటీలో డి.పి.చరిత మొదటి బహుమతి, ఎస్.హారిక మూడవ బహుమతి, స్నేహిత, లలిత్ కళ్యాణ్ కన్సొలేషన్ బహుమతులను కైవసం చేసుకున్నారు. డ్రాయింగ్ కాంపిటీషన్లో పిఎస్.వారిష్ వర్మ మొదటి బహుమతి, ఎన్.జె.లహరి రెండవ బహుమతి, నవ్య మూడో బహుమతి, రితిక, హిమాంషు కన్సొలేషన్ బహుమతులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పీఈఎస్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వైవి.కృష్ణ బాబు విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రసంశించారు. అలాగే ఉపాధ్యాయులను అభినందించారు.

చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

శాసనసభలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లావాసుల చిరకాల కల చిత్తూరు యూనివర్సిటీ అని 115 సంవత్సరాలుగా జిల్లా కేంద్రంగా ఉన్న చిత్తూరులో యూనివర్సిటీ, ఇతర ఉన్నత విద్యాసంస్థలు లేకపోవడం యువతకు తీరని లోటని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వెల్లడించారు. బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకతపై మాట్లాడారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యాసంస్థలు, కేంద్ర విద్యాసంస్థలు అన్నీ తిరుపతిలో స్థాపించారని, ప్రస్తుతం జిల్లా విడిపోవడంతో జిల్లా కేంద్రం చిత్తూరు బోసిపోయిందన్నారు. చిత్తూరుతో సహా పూతలపట్టు, జీడి నెల్లూరు, పలమనేరు నియోజకవర్గాలకు సంబంధించి యూనివర్సిటీ, కేంద్ర విద్యాసంస్థలు లేకపోవడంతో ఉన్నత విద్య కోసం యువత ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని, 2024 ఎన్నికల్లో చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చేయిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార సభలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం చిత్తూరులో ఉన్న పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల "నాక్ ఎ" గ్రేడ్‌తో నడుస్తోంది. వంద ఎకరాలకుపైగా స్థలం అందుబాటులో ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కళాశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించామని ప్రస్తుతం చిత్తూరు నలువైపులా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ హైవేలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, చెన్నై, బెంగళూరు, మైసూర్ బుల్లెట్ ట్రైన్ చిత్తూరు మీదుగా వెళ్లనుందని ఈ పరిస్థితుల్లో చిత్తూరులో అత్యున్నత సౌకర్యాలతో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచిచేసిన వారుగా మన ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతామన్నారు. ఎమ్మెల్యే గురజాల ప్రశ్నకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు బాధ్యత, తనపైన, ఎమ్మెల్యే పైనా ఉందని.. ఈ బాధ్యతను ఇద్దరు కలిసికట్టుగా పూర్తి చేస్తామని చెప్పారు.

న్యాయం కోసం వచ్చిన మహిళపై పోలీసుల వేధింపులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ కట్టుకున్న భర్త వేధిస్తున్నాడు.. హత్య చేస్తానని బెదిరిస్తున్నాడంటూ పోలీస్ సాయం కోరిన మహిళ ఫోన్ నెంబర్ ఆధారంగా తన కోరిక తీర్చమంటూ వేధించిన సంఘటన పలమనేరు పోలీస్‌స్టేషన్లో చోటుచేసుకుంది. బుధవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో బాధితురాలు మాట్లాడుతూ.. పలమనేరు మండలం గంటాఊరు కాలనీకి చెందిన షబ్రీన్ అనే మహిళ ఐదు సంవత్సరాల క్రితం తన భర్త వేధిస్తున్నాడంటూ పలమనేరు పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు తన భర్త పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులోని ఫోన్ నెంబర్ ఆధారంగా పలమనేరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు కిరణ్ తరచు బాధితురాలికి ఫోన్ చేస్తూ తన కోరికను తీర్చమంటూ వేధించేవాడని విలేకరుల సమావేశంలో షబ్రీన్ తెలిపారు. తనను హోంగార్డు కిరణ్ వేధిస్తున్నాడంటూ తనకు తెలిసిన దేవేంద్రకు చెప్పడంతో దేవేంద్ర కానిస్టేబుల్ ఉమాశంకర్ నీకు న్యాయం చేస్తాడంటూ పరిచయం చేశాడని తెలిపింది. కానిస్టేబుల్ ఉమాశంకర్ కూడా తన కోరికను తీర్చాలంటూ నాలుగు నెలలుగా తనను వేధిస్తున్నట్లు తెలిపారు. గతంలో తనకు కూల్ డ్రింక్స్‌లో మత్తు పదార్థాలు ఇచ్చి తన కుమారుడి ఎదితే తనపై అత్యాచారం చేసినట్లు బాధితురాలు వాపోయారు. తనకు జరిగిన అన్యాయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తే పలమనేరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలని చెప్పడం అక్కడి వెళ్లగా అక్కడి నుంచి బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్‌కె వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు తాను ఇచ్చిన ఫిర్యాదును ఏమాత్రం పట్టించుకోలేదని, తనను వేధింపులకు గురిచేసిన హోంగార్డు కిరణ్, అత్యాచారం చేసిన కానిస్టేబుల్ ఉమాశంకర్ పై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు. తనపై అత్యాచారం జరిగిందంటూ బంగారుపాలెం పోలీస్‌స్టేషన్ ఆశ్రయిస్తే పోలీసులు న్యాయం చేయకుండా దురుసుగా ప్రవర్తించినట్లు నిస్సహాయతను వ్యక్తం చేశారు.

చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న బాధిత మహిళ

కేసు నమోదు చేసి.. విచారిస్తున్నాం.. డీఎస్పీ

పలమనేరు: ఈ ఘటనపై పలమనేరు పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ డేగల ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. భార్యాభర్తల గొడవలపై న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన మహిళతో కానిస్టేబుల్ పరిచయం ఏర్పడిందని, కానిస్టేబుల్ ఉమాశంకర్, హోం గార్డు కిరణ్ బాధిత మహిళకు మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసినట్లు ఫిర్యాదు చేసిందని తెలిపారు. సదరు మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై పూర్తిగా విచారించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు: సీఐ

బంగారుపాళ్యం: మహిళను వేధించిన విషయంగా హోంగార్డు కిరణ్, కానిస్టేబుల్ ఉమాశంకర్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పలమనేరు చెందిన ఒక మహిళ తనను వేధించారని బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఇద్దరుపై పలు సెక్షన్లతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని, నేరం రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పుంగనూరు పిఎస్‌లో ఎస్పీ తనిఖీలు

ఒప్రజాశక్తి- పుంగనూరు: గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతామని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుసార్ డూడి అన్నారు. పుంగనూరు అర్బన్ సర్కిల్ కార్యాలయం జిల్లా ఎస్పీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల వద్ద 100 నుండి 500 మీటర్ల వరకు ఉన్న అన్ని షాపులపై మరింత నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి గ్రామంలో సదస్సులుతో అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్టేషన్‌పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ అండ్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. గంజాయిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయాలలో పాల్గొనే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష లేకుండా కఠినచర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అక్రమ రవాణాదారులు, సరఫరాదారులు, దందా నడిపే నెట్వర్క్‌లను గుర్తించి పూర్తిగా నిర్మూలించే దిశగా ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులను మత్తుపదార్థాల ప్రభావం నుండి రక్షించేందుకు జిల్లాలోని పాఠశాలలు, కాలేజీల పరిసర ప్రాంతాల్లోని 100 నుండి 500 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని దుకాణాలపై కఠిన నిఘా ఉంచాలని సూచించారు. అనుమానాస్పదమైన కదలికలు, నిషేధిత పదార్థాల విక్రయం లేదా విద్యార్థులను ఆకర్షించే అనారోగ్యకర కార్యకలాపాలు తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులలో అవగాహన పెంచే కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కేసుల్లో వృత్తి నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, సమయానికి కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. పుంగనూరు అర్బన్ ఇన్స్పెక్టర్ బి.సుబ్బారాయుడు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, పుంగనూరు ఎస్ఐ హరి ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసు స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

ఈవిఎం గోడౌన్‌లను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలో కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోడౌన్‌లను తనిఖీ చేసి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ముందస్తు చర్యల్లో భాగంగా 2002 ఓటరు జాబితాతో 2025 ఓటరు జాబితాను సరిపోల్చే కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో సెప్టెంబర్ 19 నుండి 26వ తేదీ వరకు కొనసాగుతుందని, ఇప్పటి వరకు 25శాతం జాబితా సరిపోలిందని, ఈ ప్రక్రియ నిర్వహణలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించవచ్చన్నారు. జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో బిఎల్‌ఓలకు ఈ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించవచ్చునని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాలను బిఎల్‌ఓలకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. 18 సంవత్సరాల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ సంతృప్తికరంగా కొనసాగుతున్నదని అన్నారు. ఈ టిడిపి నుంచి సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ పరదేశి, బిజెపి అట్లూరి శ్రీనివాసులు, జనసేన పార్టీ యశ్వంత్, సిపిఎం గంగరాజు, ఎలెక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

భూ సమస్య పరిష్కరించాలి

ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వెదురుకుప్పం మండలం కేశవకుప్పం ఎస్టీ కాలనీ సుబ్బమ్మకు న్యాయం చేయాలని బుధవారం చిత్తూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఎం, యానాది సంఘం ఆధ్వర్యంలో కాలనీవాసులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సావిత్రమ్మ మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన నిజమైన అర్హులైన సుబ్బమ్మకు అన్యాయం జరిగిందని, ఆమెకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆమె అనుభవంలో ఉన్న భూమి అని, సుబ్బమ్మకు ఆమె నాన్న పసుపు కుంకాల పేరుతో రాసిచ్చిన స్థలాన్ని చెంగయ్య పేరుతో ఆన్లైన్లో చేయించుకోవడం దారుణమన్నారు. రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఆమెకి న్యాయం చేయాలని కోరారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ నగరాన్ని శుభ్రంగా ఉంచడంలో కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. స్వచ్ఛతాహీ సేవా-2025 కార్యక్రమాలలో భాగంగా బుధవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి మరువలేనిది అన్నారు. కార్మికులందరూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాథమిక దశలోనే వైద్యసేవలు పొందడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు అపోలో వైద్యులచే ఎనిమిది విభాగాల్లో వైద్యపరీక్షలు, చికిత్సలు అందించి మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. ఎంహెచ్వో డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ.. 348 మంది పారిశుద్ధ్య కార్మికులు వైద్యసేవలు పొందారని, క్రమం తప్పకుండా వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు. డిప్యూటీ మేయర్లు రాజేష్ కుమార్‌రెడ్డి, ఆర్. చంద్రశేఖర్, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, అపోలో వైద్యులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవలు జరగాలని, జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్, క్లబ్ గవర్నర్ అశ్వత నారాయణ, దాత సివి.భానుమూర్తిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా కలెక్టరేట్ ప్రాంగణంలో రూ.7లక్షల విలువ గల ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. జిల్లా సచివాలయానికి ప్రతి సోమవారం సుమారు 300 నుండి 400 మంది అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వస్తారని, వీరికి ఈ ఆర్‌ఓ ప్లాంట్ ద్వారా ఉచితంగా మంచి నీటి సరఫరా ఇవ్వగలమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆర్‌ఓ ప్లాంట్‌ను నిర్వహించడానికి, శుభ్రం చేయడానికి, ఇతర అవసరాల కోసం సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. దాత సివి భానుమూర్తి మాట్లాడుతూ జిల్లా సచివాలయంలో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటుకు కోరిన వెంటనే స్థలం కేటాయించినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహణకు లక్ష రూపాయలు లయన్స్ క్లబ్ ట్రస్ట్‌కు అందించారు. కన్నన్ కళాశాల, పిసిఆర్ కళాశాలలో ఆర్‌ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. డిఆర్‌ఓ కె.మోహన్ కుమార్, ఏవో వాసుదేవన్, లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఏపీఎస్ఐడిసి డైరెక్టర్‌గా

గజేంద్ర ప్రమాణ స్వీకారం

డైరెక్టర్ గజేంద్రను సన్మానిస్తున్న రంగనాథ్

ప్రజాశక్తి- వీ కోట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వికోటకు చెందిన గజేంద్ర ప్రమాణస్వీకారం చేశారు. విజయవాడలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ ఘనంగా నిర్వహించారు. వీకోటకు చెందిన గజేంద్రను రాష్ట్రడైరెక్టర్‌గా నియమించారు. వారి ప్రమాణస్వీకార కార్యక్రమానికి వీకోట నుండి అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా తరలి వెళ్లి వారిని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గేయం రంగనాథ్, హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ ధీరజ్, చైర్మన్ హరినాథ్‌రెడ్డి, బైరెడ్డిపల్లి మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, విశ్వేశ్వరయ్య, చందు, వెంకీ, నరేష్, రవి, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

సర్వే త్వరితగతిన పూర్తి చేయండి

జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు

ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలో జరుగుచున్న వెక్టరైజేషన్ స్పెషల్ డ్రైవ్ స్వామిత్వ కార్యక్రమంను జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు, సర్వేయర్లకు ఈ సర్వే పూర్తి చేయాలన్నారు. డీపీవో మాట్లాడుతూ డ్రోన్ సర్వేల ద్వారా లభించిన కచ్చితమైన మ్యాప్‌ల ఆధారంగా, గ్రామాల అభివృద్ధికి సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించవచ్చు, ఈ పథకాన్ని జిల్లాలో విజయవంతం చేయడానికి, పంచాయతీలన్నీ క్రియాశీలకంగా పాల్గొనాలన్నారు. ప్రతి ఇంటికీ సర్వే వివరాలను తెలియజేసి, అవసరమైన పత్రాలను సమర్పించడంలో వారికి సహాయపడాలన్నారు. వెక్టరైజేషన్ ప్రక్రియ జాగ్రత్తగా సకాలంలో పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. మండలంలో స్వామిత్వ కార్యక్రమం కోసం 15మంది సర్వేయర్లకు విధులు కేటాయిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, వారందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎండిఓ బాలాజీ, ఈఓఆర్డీ శారదా దేవి, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

ప్రజాశక్తి- పెద్దపంజాణి: పరిశుభ్రమైన గ్రామాలతోనే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదులు నిర్మించవచ్చని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు అన్నారు. మండలంలో జరుగుతున్న సర్వే కార్యక్రమాలను మండల అభివృద్ధి కార్యాలయంలో సమీక్షించారు. ప్రతిరోజూ వీధులను, కాలువలను శుభ్రం చేయాలని, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియను ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఇంటికీ చెత్త సేకరణ వాహనాలు చేరుకునేలా చూడాలని, పారిశుద్ధ్యం ప్రాముఖ్యతపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీల్లో ఉన్న శానిటేషన్ సిబ్బంది పనితీరును సమీక్షించి, వారికి అవసరమైన వనరులు, శిక్షణ అందేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ కెఎన్.బాలాజీ, డిప్యూటీ ఎంపీడీఓ శారదాదేవి, పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్‌లు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పేదలకు అభివృద్ధి ఫలాలు అందించాలి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: నిరుపేదలను గుర్తించి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసి పేదరిక నిర్మూలనకు కృషి చేద్దామని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయ సముదాయంలో మండలంలో సచివాలయ ఉద్యోగులకు పి4 శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన చేయాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మార్గదర్శకులతో సమన్వయం చేసుకొని నిరుపేదలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు అందరూ ఉద్యోగస్తులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కేఎన్.బాలాజీ, డిప్యూటీ ఎంపిడిఓ శారదాదేవి, శిక్షకులు మధుసూదన్, శ్రీజ, సచివాలయం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది పాత్ర కీలకం:ఎంపీడీవో

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: పేదలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన పై4 కార్యక్రమం విజయవంతం కావాలంటే, సచివాలయ సిబ్బంది కీలకమైన పాత్ర పోషించాల్సిన అవసరముందని ఎంపీడీవో చంద్రశేఖర రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 19 సచివాలయాల సిబ్బంది పి 4పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు విజయ, పవన్, సర్వే ప్రక్రియను వివరించారు. ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా పి4 సర్వే, ఎలాంటి డేటా ఎంట్రీ వంటి అంశాలపై సిబ్బందికి పరిపాలనాధికారి ఆనందబాబు తెలియజేశారు.

నేటి నుంచి ఉచిత అంబులెన్స్

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు లయన్స్ క్లబ్ వారు నియోజకవర్గ ప్రజల వైద్య అవసరాల నిమిత్తం ఉచిత అంబులెన్స్ వాహనం నేటి నుండి అందుబాటులో తీసుకొని వచ్చినట్లు లయన్ సత్యకుమార్ తెలియజేశారు. లయన్స్ క్లబ్ పలమనేర్ వారిచే నిర్వహించబడుతున్న ఉచిత అంబులెన్స్ గత నెలరోజులుగా ఎఫ్‌సి ఇన్స్పెక్షన్ కారణం చేత వాడుకలో లేదన్న విషయం పాఠకులకు విధితమే. గురువారం నుండి ఉచిత అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని, డ్రైవర్, డీజిల్ ఖర్చులు మాత్రం భరించుకోవాలని తెలిపారు. చిత్తూరు, వేలూరు, తిరుపతి, కుప్పం, బెంగళూరు వరకు ఆక్సిజన్ సౌకర్యం కలదని, ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సౌకర్యం కొరకు 9848576544 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పీవీ పాఠశాల గుర్తింపు రద్దుపై ఆందోళన

ప్రజాశక్తి- విజయపురం: స్థానిక మండలంలోనీ పన్నూరు సబ్‌స్టేషన్‌లో పీవీ పాఠశాల గుర్తింపు రద్దుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం పాఠశాల ఆవరణంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యాసంవత్సరం మధ్యలో పాఠశాలను రద్దు చేయడం ఎంత వరకు సమంజసం అంటూ వాపోయారు. పాఠశాలలో 147మంది విద్యార్థులు చదువుతున్నారని, 20 సంవత్సరాల పాటు ఉచిత విద్య, వసతిని అందిస్తూ ఉన్న పాఠశాల గుర్తింపు రద్దు చేయడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ కారణంగా 62 మంది అశ్వస్థతకు గురైన విషయమై యాజమాన్యానికి సంబంధం లేదని ఎంఈవో, డీవైఈవోలకు తెలియజేశామన్నారు.

నగరి ఎంపీడీవోగా వాణి

ప్రజాశక్తి- విజయపురం (నగరి): నగరి ఎంపీడీవోగా కె.వాణి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా ఉన్న ఈమె ఉద్యోగోన్నతిపై నగరికి ఎంపీడీవోగా విచ్చేశారు. నగరి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న కృష్ణారెడ్డి నూతన ఎంపీడీవో కె.వాణికి బాధ్యతలు అప్పగించారు.

నూతన ఎంపీడీవోకు సన్మానం

ప్రజాశక్తి- సోమల: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో జివిఎస్‌వి.ప్రసాద్‌ను మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరయ్య వైస్ ఎంపీపీ ప్రభాకర్, సర్పంచ్ సురేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, వైసిపి నాయకులు అమాస మోహన్ నాగేశ్వరావు, వరదం వెంకటరమణ, లక్ష్మీపతి సాంబయ్య బగ్గిడి నాగరాజా మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువ కప్పి సన్మానించారు.

భాషా పండితులకు న్యాయం చేయండి..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా భాషా పండితులుగా విధులు నిర్వహిస్తున్న వారికి న్యాయం చేయాలని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వీ.రెడ్డిశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పర్మినెంట్ స్థానాలు లేక ఏడాదికి ఒక స్కూలు మారుతూ మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న భాషా పండితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వలన పండితులు ఉద్యోగోన్నతికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు పండితులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని వినతులు చేసిన నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1207 మందికి ఉద్యోగోన్నతి కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పశుగ్రాస విత్తనాలు పంపిణీ

రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి శ్రీవిద్య

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: మండలంలోని తయూరు పశువైద్య కేంద్రంలో బుధవారం పశుగ్రాస విత్తనాలను రాయితీపై తయ్యూరు పశువైద్యాధికారి శ్రీవిద్య రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2200 కేజీలు మొక్కజొన్న విత్తనాలు, 2400 కేజీలు హైబ్రిడ్ మల్టీ కట్ ఎర్ర జొన్న విత్తనాలు పశు వైద్య కేంద్రం, రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని, మార్కెట్ ధర ప్రకారం కిలో మొక్కజొన్న విత్తనాలు రూ.68ల కాగా రాష్ట్ర ప్రభుత్వం రూ.17లకే రాయితీపై ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హైబ్రిడ్ మల్టీ కట్ ఎర్ర జొన్న విత్తనాలు రూ.92 ల కాగా ప్రభుత్వం రాయితీ ద్వారా రూ.23లకు అందిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు తమ భూమి పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డ్ జిరాక్స్‌లు తెచ్చి తీసుకోవాల్సిందిగా తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

వృద్ధురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు పంచాయతీ, ధర్మాచెరువు గ్రామంలోని టి.రంజితమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఉందన్న విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు వి.నిధి బుధవారం ఆమెను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట రాజారత్నం, దాశయ్య, ఉమాపతి, రాము, శ్రీను, వాసు తదితరులున్నారు.

ఎంపీడీవోను సన్మానించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొత్తగా వచ్చిన ఎంపీడీవో మనోహర్ గౌడ్‌ను బుధవారం మండల బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతి యాదవ్ శాలువ కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోదండ రెడ్డి, నాయకులు సుబ్రహ్మణ్యం, చంద్రబాబు గౌడ్, సోమశేఖర్ ఉమాపతి పాల్గొన్నారు.

26న చిరు వ్యాపారస్తులకు అవగాహన

ప్రజాశక్తి- కుప్పం: లోక్ కళ్యాణ మేళా ద్వారా చిరు వీధి వ్యాపారస్తుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుటకు డిజిటల్ లావాదేవీలాపై బ్యాంకు సిబ్బంది మెప్మా ఆధ్వర్యంలో 26న అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఉదయం 10.30గంటలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో పలు అంశాలకు సంబంధించి వ్యాపారస్తులకు వివరించడం జరుగుతుందన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని చిరు వ్యాపారస్తులు అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

ధ్రువీకరణ పత్రాల కోసం వినతి

ప్రజాశక్తి -కుప్పం: డప్పు కళాకారులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలంటూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పు కళాకారులు తహశీల్దార్ చిట్టి బాబుకు వినతిపత్రం అందజేశారు. కుప్పం మున్సిపాలిటీ డీకే.పల్లి ఎస్సీ కాలనీకి చెందిన డప్పు కళాకారులు తమకు ధ్రువీకరణ పత్రాలు కావాలంటూ తహశీల్దార్‌ను కోరారు. సిబ్బంది ద్వారా విచారణ చేపట్టి అర్హులైన వారికి గుర్తింపు కార్డులు ఇస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, మురుగేష్ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగించాలి: వైసిపి

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు కే.కోదండ రెడ్డి, వైసిపి నాయకులు ఎంపీడీవో ఏపీఆర్ కుమార్, తహశీల్దార్ శివయ్యకు వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి, కాలువ, బస్‌స్టేషన్ ఆక్రమణల తొలగింపునకు తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్టు తెలిపారు. డొంకుమానిపల్లి రెవెన్యూలోని సర్వే నెంబర్ 92/2లోని 2.08 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చెర నుంచి విడిపించి, ప్రభుత్వ- ప్రజాఅవసరాలకు వినియోగించాలని, కెనమాకులపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 124లోని 7.24 ఎకరాల చెరువు భూమిని పూర్తిగా సర్వే చేసి మొత్తం ఆక్రమణలను తొలగించటంతో పాటు దానిచుట్టూ ట్రెంచి తవ్వించాలని కోరారు. వైసిపి మండల కన్వీనర్ దండపాని, ఎంపిటీసీ రమేష్, మురళీమోహన్ రెడ్డి, మురుగేష్, చలపతి, ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, చెరుకుబల్ల సర్పంచ్ భాస్కర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం: సిడిపిఓ

పుంగనూరులో..

ప్రజాశక్తి- పుంగనూరు: ఆరోగ్యవంతంగా ఉండాలంటే పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని పుంగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేశ్వరి అన్నారు. పోషణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా వనమలదిన్నె పంచాయతీలో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ పోషణ మాసోత్సవాలు నిర్వహించి మహిళలకు, బాలింతలకు, గర్భిణీలకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ పాల్గొని బాలింతలకు, మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాధా, ఏసీడీపీఓ సుజాత, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: గర్భిణులు, కిషోర్ బాలికలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యంతో జీవించవచ్చని సిడిపిఓ శోభారాణి తెలిపారు. బుధవారం మండలంలోని పద్మాపురం గ్రామ సచివాలయంలో నిర్వహించిన స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్స్‌లో పౌష్టికాహారానికి సంబంధించి ఆకుకూరలు, కోడిగుడ్లు, కాయగూరలు, పిండి వంటలు ఎలా వినియోగించాలని ప్రజలకు వివరించారు. వైద్యాధికారి షమామ రెహమాన్, వైద్యసిబ్బంది, అంగన్వాడీలు నాగరాణి, హేమలత శ్యామల, ఆశాలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: చంటి పిల్లలకు తల్లిపాలే ఆరోగ్యమని సిడిపిఓ వినతశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని కోదాలమడుగు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మిరాధిక ఆధ్వర్యంలో పోషణ మా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ సమతుల్య ఆహారంతో ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు తగిన పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో దొరికే ఆకుకూరలు కాయలను ప్రదర్శించారు. అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, కుమారి పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండల పరిధిలోనే కొల్లాగుంట గ్రామంలో బుధవారం స్వస్థనారి స్వశక్త్ అభియాన్ కార్యక్రమం టిడిపి యువ నాయకుడు పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కేన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే సుఖ ప్రసవం జరుగుతుందని తెలిపారు. 190 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు మాత్రలు, టానిక్స్ పంపిణీ చేశారు. ఆయుర్వేదిక్ వైద్య అధికారిని డాక్టర్ దీపిక, సర్పంచ్ దివ్య గాంధీ, జయచంద్ర, కేశవులు శెట్టి, తులసి రామ్, నోమేష్, వైద్య బృందం పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

విజయపురం పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న వేణుగోపాల్

ప్రజాశక్తి- విజయపురం (నగరి) : ప్రస్తుత సీజన్‌లో మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఆయన మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డితో వ్యాధులు ప్రభలకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. మున్సిపల్ పరిధిలో ఖాళీ నివేశాల్లో నీళ్ల నిలవడం వలన దోమలు ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి అవుతుందని, వాటిని నిషేధించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తరచూ దోమల నివారణ చర్యలు చేపట్టడం వ్యాధుల నివారణలో ముఖ్యమని తెల్చారు. వ్యక్తిగత శుభ్రత, దోమల నివారణ, జ్వరం గురించి పురప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై చర్చించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో జ్వరం కేసులు నమోదైతే వెంటనే ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్‌కు కానీ ఏరియా హాస్పిటల్‌కు కానీ తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కెజి. పురుషోత్తం, జిల్లా స్థాయి సబ్ యూనిట్ ఆఫీసర్ శివ సుబ్రహ్మణ్యం, నగరి సబ్ యూనిట్ ఆఫీసర్ శివముని, హెల్త్ అసిస్టెంట్ బాలాజీ పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రమైన విజయపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ బుధవారం తనిఖీ నిర్వహించారు. ల్యాబ్‌ను సందర్శించి రిజిస్టర్ చూసి ప్యాసివ్ సర్వైలెన్స్ న్యూ ఓపీడీ 15 శాతంగా, యాక్టివ్ సర్వైలెన్స్ 100 శాతంగా ఉండాలని సూచించారు. మలేరియా రక్త పరీక్షలు పరిశీలించే విధానాన్ని తెలియజేశారు. అనంతరం వెక్టర్‌బోర్న్ డిసీజ్ గురించి సూచనలిచ్చారు. వైద్యాధికారులు విష్ణుప్రియ, సబ్యూనిట్ అధికారులు శివ ముని, శివసుబ్రహ్మణ్యం, సీహెచ్వో భాగ్యలక్ష్మి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానానికి దారి కోసం గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి- విజయపురం (నగరి): జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా గుడికంద్రిగ గ్రామం వద్ద శ్మశానానికి వెళ్లే దారి మూసుకుపోవడంతో గ్రామస్తులు ఆగ్రహంతో రోడ్డెక్కారు. శ్మశానానికి మృతదేహాలను ఎలా తీసుకెళ్లాలో అధికారులే చెప్పాలంటూ తచ్చూరు జాతీయ రహదారిపై షామియానా వేసి రోడ్డుపై కూర్చుని ధర్నా చేశారు. రోడ్డు పనులకు వెళ్లే గ్రావెల్ టిప్పర్లను అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపై టిప్పర్లు సుదూర ప్రాంతం వరకు బారులు తీరాయి. సమాచారం అందుకున్న ఆర్డీవో అనుపమ, తహశీల్దార్ రవికుమార్, జాతీయ రహదారి అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చించారు. అయితే ఇప్పటికే మూడుసార్లు ఈ అంశంపై తాము నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని, అయినా ఫలితం శూన్యమన్నారు. తమ సమస్యకు పరిష్కారం చూపకుండా జాతీయ రహదారి సంబంధిత అధికారులు వారిపని వారు కానిచ్చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తప్పనిసరిగా గుడికంద్రిగ వద్ద శ్మశానికి వెళ్లేందుకు గేటు వేసి దారి వసతి కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన గ్రామస్తులు నిరసన విరమించారు.

సమాజ సేవే ధ్యేయంగా ఎన్ఎస్ఎస్

ప్రజాశక్తి- విజయపురం (నగరి): సమాజ సేవే ధ్యేయంగా ఎన్ఎస్ఎస్ ధ్యేయంగా ఎన్ఎస్ఎస్ పనిచేస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. ఎన్ఎస్ఎస్‌డేను పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థిలో సానుభూతి, క్రమశిక్షణ, త్యాగం, నాయకత్వ లక్షణాలు వంటి వాటిని అభివృద్ధి చేసి ఆదర్శ పౌరుడిగా తీర్చిదిద్దడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర వహిస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర రాజు మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ప్రజల ఆరోగ్య సంరక్షణ, రక్త దానం, పరిశుభ్రత, మొక్కలు నాటడం, ఓటర్ల నమోదు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు స్పందించడం వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గోపి, ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ డాక్టర్ భాస్కర్, సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ అరుణకుమారి, లాల్ బాషా, కుమారి, శ్రీజోతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్‌డేను పురస్కరించుకొని విద్యార్థులకు సమాజసేవలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రిన్సిపాల్ జి.మంజుల ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ అధికారి బ్రహ్మానందం, అధ్యాపకులు సుదర్శన్‌బాబు, బాషా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చాముండేశ్వరి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని డాక్టర్ వైయస్సార్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మీ ప్రసన్నలత ఎన్ఎస్ఎస్‌లో ప్రతి విద్యార్థి పాల్గొని సేవా కార్యక్రమాలను చేపట్టాలని, గ్రామాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని, ఆరోగ్యపరమైన, శుభ్రత పరమైన పచ్చదనానికి సంబంధించిన విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సి.మంగళ గౌరీ, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

మార్గదర్శకంగా తయారు కావాలి (ఎన్ఎస్ఎస్)

ప్రిన్సిపాల్ డాక్టర్ వందన త్రిపాఠి

బంగారుపాళ్యం: ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రాబోయే తరానికి మార్గదర్శకగా తయారు కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వందన త్రిపాఠి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె

గుడిపల్లి ద్రావిడ యూనివర్శిటీలో

మాట్లాడుతూ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఎన్ఎస్ఎస్ పాల్గొని మెలుకవులు నేర్చుకోవాలని, సేవా దృక్పథం కలిగి ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విపత్తుల సమయంలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న వాలంటరీలకు ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. అధ్యాపకులు గిరిబాబు, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవ పథక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఎం.దొరస్వామి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఆర్.యశోద వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పాత్రాలు, బహుమతులు ఇచ్చి అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్స్ డాక్టర్ ఎం. హరికృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ టి.శోభ, డాక్టర్ వి.కళావతి, డాక్టర్ టి.వెంకటస్వామి, డాక్టర్ జి.శైలమ్మ పాల్గొన్నారు.

సోమల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అధ్యాపక బృందం ఘనంగా వేడుకలను నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్ కళాశాల ఆవరణంలో శ్రమదానం ద్వారా పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

పలమనేరు: ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 62వ జాతీయ సేవా పథకం (ఎస్ఎస్ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఎం.వెంకటేసులు, ఎస్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్స్ డాక్టర్ ఆర్.వెంకటేష్ బాబు, డాక్టర్ పి.రవీంద్రనాథ్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో అత్యధిక ప్రతిభ చూపిన వాలంటీర్స్ రూపేష్, మానస, లిఖితను అభినందించారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిదంబరం, అకాడమిక్ కోఆర్డినేటర్ నందీశ్వరయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీరు, డాక్టర్ వాసు, పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి- రొంపిచర్ల: పులిచెర్ల- మంగళంపేట మార్గంలోని రెడ్డివారిపల్లి వద్ద అటవీశాఖ వారికి అందిన రహస్య సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎం.గురుప్రభాకర్ తెలిపారు. 302 కిలోలు గల పది దుంగలను కారులో అక్రమంగా తరలిస్తుండా పట్టుకున్నట్లు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం సేలంకు చెందిన ఇళయరాజా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా ఎర్ర చందనం దుంగలను శేషాచలం అటువైపు ప్రాంతం నుంచి తరలిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ అధికారుల అంచనా ప్రకారం ఎర్రచందనం విలువ రూ.16, 82,250లు, కారు రూ.8లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.చంద్రశేఖర్, సెక్షన్ ఆఫీసర్ కె.ప్రకాష్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.ప్రతాప్, పి.రెడ్డి ప్రసాద్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సు బోల్తా.. 15 మందికి గాయాలు

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు- నాయుడుపేట ఆరు వరసల జాతీయ రహదారిలోని పాలకూర సమీపంలో ప్రైవేటు బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో 15 మంది గాయాల పాలయ్యారు. పోలీసుల వివరాలు మేరకు.. బుధవారం వేకువ జామున రెండు గంటల ప్రాంతంలో బెంగళూరు నుంచి తిరుపతి వైపు వెళుతున్న గ్రీన్‌లైన్ ప్రైవేట్ బస్సు రహదారి పక్కన ఉన్న కాలువలోకి అదుపుతప్పి దిగడంతో ఈ ప్రమాదం సంభవించింది. పెనుప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ క్షతగాత్రులను 108 సాయంతో చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో 13 మంది బెంగళూరుకు చెందిన వారు కాగా ఇద్దరు తిరుపతికి చెందిన వారిగా గుర్తించారు. ఈ మేరకు పూతలపట్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హుండీ చోరీల నివారణకు కమిటీలు: సిఐ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: పలమనేరు సర్కిల్ పరిధిలోని ఆలయాల వద్ద భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని, ఆలయ కమిటీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలమనేరు రూరల్ సిఐ పరశురాముడు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ఆలయాల్లో హుండీ చోరీలు, విలువైన ఆభరణాల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆలయ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కాపలాదారులను నియమించి భద్రతను కట్టుదిట్టం చేయాలని, ఆలయంలోని విలువైన వస్తువులను భద్రపరచాలని, హుండీలలోని నగదును ప్రతినెలా లెక్కించి భద్రపరచుకోవాలని సూచించారు.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని బస్‌స్టాప్ కూడలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కుమారుడు డాక్టర్ రాహుల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు, సింగల్ విండో అధ్యక్షుడు మోహన్ నాయుడు, మండల అధ్యక్షుడు స్వామిదాస్, జ్యోతి యాదవ్, హరీష్ యాదవ్, కోదండరెడ్డి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండల కేంద్రంలో మాజీ మండలాధ్యక్షులు మోహన్ మురళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే థామస్ కుమారుడు రాహుల్ జన్మదిన వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేసి రాహుల్‌కి జన్మదిన శుభాకాంక్షలుత తెలిపారు. మండల పార్టీ ప్రధానకార్యదర్శి నరసింహ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి చంగ్రాయిరెడ్డి, గంటావారిపల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం : ఎమ్మెల్యే థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ జన్మదిన వేడుకలను ఆరిమాని గంగమ్మ గుడి వద్ద మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లంధర్ నాయుడు, సిద్దయ్య శెట్టి, మాజీ ఎంపిటిసి వెంకటరమణ, హిమాచలపతి రెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) AT PUTTUR
E.P.No.19 OF 2023

Between
M.Vijay Kumar ...Decree Holder
And:
G.Hanumantha Rao ...Judgment Debtor
To, G. Hanumantha Rao, S/o. Venkataswamy, R/o. O.G Kuppam Village, Kavetipuram Post, Nagari Mandal, Chittoor District.

NOTICE TO THE JUDGMENT DEBTOR

Please take Notice that whereas you have failed to satisfy, a decree passed against you in the above suit infavour of the above decree holder. It is ordered that you the said J.Dr and you are hereby prohibited and restrained until further orders of this Court form transferring or charging the properties specified in the schedule here to annex by sale gift or otherwise and that all persons be and that they are hereby prohibited from receiving the same by purchase gift or otherwise.

It is also ordered that you should attend the Court on 08.10.2025, to take notice of the date fixed for setting the terms of the proclamation of sale. If you failed to appear in person or through an Advocate on 08.10.2025 at 10.30 A.M before the said Court, thus the matter will be decided as ex-parte.
This is the order of the Hon'ble Court.

SRI D. RAJASEKHAR,
ADVOCATE FOR D.HR

IN THE COURT OF THE HON'BLE XI ADDL. DISTRICT JUDGE, CHITTOOR DISTRICT AT : PILER
I.A.No. 32/2024
O.S.No. 04 of 2023

Between:
Shaik Khader Basha & others.
...Petitioners/Plaintiffs
And
Dr. C. Sandeep Kumar & others.
...Respondents/Defendants

NOTICES TO RESPONDENT NO. 76

76. S. Srinivasulu Reddy, S/o Late S. Narayana Reddy, r/at Gundluruvaripalli, H/o Peddamallela, Village & Post, Rompicherla Mandal, Chittoor District.

Whereas the above named petitioner(s)/ Plaintiff(s) have filed the petition in the above matter. If you have got any objection, you may appear before this Court at 10:30 AM on 14-10-2025 either in person or through an advocate and file your objection before the Hon'ble Court. If you fail to do so, the matter will be decided ex-parte.

//By Order of Court//

CMR VELU
SK. MASTHAN ZULFEKAR
Advocates, Hyderabad.
Cell No: 7702637790.
B.RAVEENDRANATHA REDDY
Advocate, Piler.